
శ్రీ బాలా ముక్తావలీ స్తోత్రం

- భావార్థముతో -

శ్రీరస్తు శుభమస్తు



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/



కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

Kiron Type Institute

శ్రీ బాలా ముక్తావలీ స్తోత్రం - భావార్థముతో -

01. బాలార్కకోటిరుచిరాం కోటిబ్రహ్మాండభూషితాం।
కందర్పకోటిలావణ్యాం బాలాం వందే శివప్రియాం॥

ఈశ్వరుని ప్రియమైన దేవేరియై, కోటి సూర్య సమాన ప్రభాసముతో జాజ్వల్యమానముగా ప్రకాశిస్తూ, కోట్ల కొలది జగత్తులను తన ఆభరణములుగా ధరించి, కోట్లమంది మన్మథులకంటే జగదేక సౌందర్యవతియైన బాలాత్రిపురసుందరికి మనఃపూర్వకముగా నమస్కరిస్తున్నాను.

- - - === - - -

02. వహ్నికోటిప్రభాం సూక్ష్మాం కోటికోటిసహేలినీం।
వరదాం రక్తవర్ణాం చ బాలాం వందే సనాతనీం॥

ప్రారంభము లేని పూర్వజయై, అత్యంత సూక్ష్మరూపిణియై, కోట్లకొలది చంద్రబింబముల ప్రకాశము కలిగి, రక్తవర్ణ స్వరూపిణియై, సమస్త జనులను రక్షించి కాపాడే బాలాత్రిపుర సుందరికి మనఃపూర్వకముగా నమస్కరిస్తున్నాను.

- - - === - - -

03. జ్ఞానరత్నాకరాం భీమాం పరబ్రహ్మావతారిణీం।
పంచప్రేతాస నగతాం బాలాం వందే గుహాశయాం॥

జీవులలోని మనసు అనే గుహలో స్థిరముగా కొలువై, జ్ఞానసంపదకు అపార నిధిగా, పూర్ణ స్వరూపిణియై, పరబ్రహ్మ స్వరూపిణియై, బ్రహ్మ, రుద్ర, విష్ణు, సదాశివ, ఈశ్వరులు మంచపు కోళ్లు, పలకగా ఉన్న సింహాసనముపై స్థితురాలైన, బాలాత్రిపుర సుందరికి మనఃపూర్వకముగా నమస్కరిస్తున్నాను.

- - - === - - -

04. పరాప్రాసాదమూర్ధ్నిస్థాం పవిత్రాం పాత్రధారిణీం।
పశుపాశచ్ఛిదాం తీక్ష్ణాం బాలాం వందే శివాసనాం॥

ముక్తి సామ్రాజ్యమును ప్రసాదించువాడై, అత్యంత పవిత్రస్వరూపుడై, చేత కపాలమును ధరించి, జీవుల పాశములను త్రెంచే పశుపతియైన ఈశ్వరుని ప్రక్కన చిద్విలాసముగా కొలువై ఉండే బాలాత్రిపుర సుందరికి మనఃపూర్వకముగా నమస్కరిస్తున్నాను.

– – – === – – –

05. గిరిజాం గిరిమధ్యస్థాం గీః రూపాం జ్ఞానదాయినీం।
గుహ్యతత్వపరాం చాద్యాం బాలాం వందే పురాతనీం॥

అత్యంత పురాతనురాలై, పర్వతాధీశుడైన హిమవంతుని పుత్రికగా, రజతగిరిపై కొలువై ఉండి, నాద స్వరూపిణియై, జ్ఞానప్రదాతయై, అత్యంత రహస్యమైన జ్ఞాన స్వరూపము తానైన బాలాత్రిపుర సుందరికి మనఃపూర్వకముగా నమస్కరిస్తున్నాను.

– – – === – – –

06. బౌద్ధకోటి సుసౌందర్యాం చంద్రకోటి సుశీతలాం।
ఆశావాసాం పరాం దేవీం బాలాం కపర్దినీం॥

తన నాథుడైన ఈశ్వరునివలె చేత కపాలమును ధరించి, కోట్లకొలది జ్ఞానులకు జ్ఞానప్రదాతగా, కోట్లాది చంద్రబింబములకంటే చల్లని అమృత ధారలను వర్షించునదై, వాంఛాతీత స్వరూపురాలైన బాలాత్రిపుర సుందరికి మనఃపూర్వకముగా నమస్కరిస్తున్నాను.

– – – === – – –

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్

07. సృష్టిస్థిత్యంత కారిణీం త్రిగుణాత్మక రూపిణీం।
కాలగ్రసన సామర్థ్యాం బాలాం వందే ఫలప్రదాం॥
(ఆశావాసాం పరాం దేవీం వందే బాలాం కపర్దినీం॥)

సమస్త జగములను సృష్టించి, పాలించి, లయము చేసి, సత్వ రజస్ తమో గుణములైన త్రిగుణాత్మక స్వరూపిణిగా, ఈశ్వరుని ఎడమ పాదముతో యముని తన్నినదైన బాలా త్రిపుర సుందరికి మనఃపూర్వకముగా నమస్కరిస్తున్నాను.

- - - === - - -

08. యజ్ఞనాశీం యజ్ఞదేహాం యజ్ఞకర్మశుభప్రదాం।
జీవాత్మ విశ్వజననీం బాలం వందే పరాత్పరాం॥

జ్ఞానాతీత స్వరూపిణిగా, దక్షుని యజ్ఞమును ధ్వంసము చేయించినదై, యజ్ఞ దేహస్వరూపము తానై, యజ్ఞములు చేయువారికి శుభ ఫలితములను ప్రసాదించునదై, సమస్త జీవులలో ఆత్మ స్వరూపిణియై, ఎనభై నాలుగు లక్షల జీవరాసులకు మాతృ స్వరూపిణియైన బాలాత్రిపుర సుందరికి మనఃపూర్వకముగా నమస్కరిస్తున్నాను.

- - - === - - -

09. ఇత్యేతత్పరమం గుహ్యం నామ్నా ముక్తావలీస్తవం।
యే పఠంతి మహేశాని ఫలం వక్తుం న శక్యతే॥

అత్యంత రహస్యమైన ఈ ప్రార్థనను నిత్యం భక్తి శ్రద్ధలతో పఠించిన వారు, అమితమైన శుభ ఫలితములను పొంది, సుఖప్రదమైన జీవితాన్ని, గడిపి, అంత్యమున అందమైన, సుగంధపూరితమైన పుష్పములతో కూర్చబడిన పూమాల వలె బాలా త్రిపుర సుందరి కంఠసీమను అలంకరిస్తారు.

- - - === - - -

10. గుహ్యాద్గుహ్యతరం గుహ్యం మహాగుహ్యం వరాననే।
విద్యార్థీ లభతే విద్యాం ధనార్థీ ధనమాప్నుయాత్॥

- - - === - - -

11. కన్యార్థీ లభతే కన్యాం మోక్షార్థీ మోక్షమాప్నుయాత్।
బహునాత్ర కిముక్తేన చింతామణిరివాపరం॥

- - - === - - -

12. గోపనీయం ప్రయత్నేన గోపనీయం న సంశయః।
అన్యేభ్యో నైవ దాతవ్యం కిమన్యచ్ఛ్రోతుమిచ్ఛసి॥

- - - === - - -

- - ఇతి శ్రీ విష్ణుయామలే " శ్రీ బాలా ముక్తావలీ స్తోత్రం " సంపూర్ణమ్ - -

- - - === - - -

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

Kiron Type Institute



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియచేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)